జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :158 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 23 ఆదివారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-
బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# మిర్చి రైతులకు ఊరట

**సాగు వ్యయం-మార్కెట్ ధరల మధ్య ఉన్న తేడాను చెల్లించేందుకు కేంద్రం ఓకే**

**ఎంఐఎస్ కింద 75% పంటను కొనుగోలు చేయడానికి సుముఖం**

**చంద్రబాబు విజ్ఞప్తులకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సానుకూల స్పందన**

**ఎగుమతుల్లో సమస్యలపై త్వరలో రాష్ట్రస్థాయి సదస్సు**



**ధరలు పడిపోయి ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ మిర్చి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తులకు కేంద్రం సానుకూలంగా స్పందించింది.**

దిల్లీ: ధరలు పడిపోయి ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ మిర్చి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తులకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ఆ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది శుక్రవారం ఇక్కడి కృషిభవన్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి చర్చించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ తరపున పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కొనుగోలు చేసి మార్కెట్ ధర- సాగు ఖర్చుకు మధ్య ఉన్న తేడాను కేంద్రం చెల్లించడం, ఎంఐఎస్ కింద సేకరించే సరకు గరిష్ఠ పరిమితిని 25% నుంచి 75% వరకు పెంచడం, మిర్చి సాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన ధర ప్రకారం కాకుండా ఏపీ ప్రభుత్వం ఖరారు చేసిన రూ.11,600ని పరిగణనలోకి తీసుకోవడం, ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపైనే చర్చించారు. ఇందులో తొలి మూడు డిమాండ్లకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఎగుమతుల విషయంపై మాత్రం రాష్ట్రంలో ప్రత్యేక సదస్సు నిర్వహించి క్షేత్రస్థాయిలోని రైతులు, ఎగుమతిదారులు, ఇతర భాగస్వామ్యపక్షాల సలహాలు, సూచనలు తీసుకొని వాటిని అమల్లోకి తెస్తామని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.కేంద్ర వ్యవసాయ మంత్రి భరోసా: రామ్మోహన్‌నాయుడు"సీఎం చంద్రబాబు వినతిపై వ్యవసాయమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వెంటనే స్పందించి ఈ సమావేశం ఏర్పాటుచేశారు. గురువారం మధ్యప్రదేశ్‌లో ఉన్నందున చంద్రబాబును కలవలేకపోయిన వ్యవసాయమంత్రి.. శుక్రవారం దిల్లీకి రాగానే తొలి సమావేశం మిర్చి రైతుల విషయంపైనే ఏర్పాటుచేసి సమస్యను అన్ని కోణాల్లో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మిర్చి కొనుగోళ్లు త్వరగా ప్రారంభిస్తామని చెప్పారు. పంట ఉత్పత్తి వ్యయానికి, కొనుగోలు ధరకు మధ్య అంతరాన్ని వీలైనంత త్వరగా చెల్లిస్తామని చెప్పారు. ఎంఐఎస్ కింద 25% వరకు ఉన్న గరిష్ఠ పరిమితిని 75% వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. మిర్చిసాగుకు క్వింటాకు రూ.10వేల పైచిలుకు ఖర్చవుతుందని కేంద్రం నిర్ణయిస్తే... మేం రూ.11,600 అవుతుందని గట్టిగా చెప్పి, ఆ మేరకు పెంచాలని డిమాండ్ చేశాం. దీంతో సాగు వ్యయాన్ని పెంచాలని ఐకార్ అధికారులకు శివరాజ్‌సింగ్ చౌహాన్ గట్టిగా చెప్పారు.

## రంగంలోకి 30 వేల మంది!



2వ

రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.



2వ

## కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం



## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు**

2వ

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

**సొరంగ పనులు**
**చేపడుతుండగా కూలిన పైకప్పు**
**ఏడుగురు కార్మికులకు**
**తీవ్ర గాయాలు**
**ఆస్పత్రికి తరలించి చికిత్స**
**రేవంత్ దిగ్భ్రాంతి...**
**హుటాహుటిన ఉత్తమ్ చేరిక**




2వ



2వ

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

**7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..**

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



2వ

## శ్రీవారి మెట్టు మార్గంలో దర్శన టోకెన్లు ఉచితం..



2వ

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన

### రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత



నిజామాబాద్: నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్ధత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టీ .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.

## నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే

**కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం**

**పకడ్బందీగా కులగణన సర్వే చేసిన**

**రాష్ట్రం మరొకటి ఉండదు:**

**కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి**

**విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి**

**కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ**

2వ



ఉదయం

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ.. 7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..

నల్గొండ:నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్లుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం

ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల పట్ల అలసత్వం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదని గుర్తించినప్పటికీ ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్టు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

నాగర్‌కర్నూలు:ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని

స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్ట్‌లలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది.

## నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది



హైదరాబాద్: బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో

82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు.

బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వి హెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## రంగంలోకి 30 వేల మంది!



రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

రాజధాని అమరావతి పనుల్లో ఇక వేగం పెరగనుంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు మొదలుకానున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టెండర్ల ఖరారులో ఆలస్యమైంది. అయితే టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో మిగతా పనులకు టెండర్లు పిలవనున్నారు. అనంతరం మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో 30 వేల మందితో అమరావతి పనులు జరుగుతాయని అధికారులు చెప్తున్నారు. అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయెుద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగు తాయని అధికారులు చెప్తున్నారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014-19 మధ్య న అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరావతిలో ఎన్‌ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపె ట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్‌ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్‌ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియ మించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్ గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో దర్శన టోకెన్లు ఉచితం..

తిరుపతిలోని రైల్వేస్టేషన్, బస్టాండు, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల నుంచి భక్తులకు మాయమాటలు చెబుతున్నారు. తిరుపతిలో టైమ్ స్లాట్ టోకెన్లు పొందాలంటే కష్టమని.. తమతో వస్తే శ్రీవారిమెట్టు వద్ద క్షణాల్లో దర్శన టోకెన్లు ఇప్పిస్తామంటున్నారు. భక్తులు నిజమని నమ్మి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ శ్రీవారిమెట్టు దగ్గరకు చేరుకుంటున్నారు. ఇక్కడ కాలినడకన వెళ్లే భక్తులకు రోజుకు మూడు వేలు టోకెన్లు మాత్రమే ఇస్తున్నారు. తీరా శ్రీవారి మెట్టు మార్గం దగ్గరకు వెళ్లిన భక్తులు టోకెన్లు అయిపోవడంతో ఉసూరుమంటూ కాలినడకన తిరుమల వెళ్తున్నారు.

టైమ్ స్లాట్ దర్శన టోకెన్ల పేరుతో తిరుపతి నుంచి శ్రీవారిమెట్టుకు ఆటోవాలాలు భక్తుల్ని తరలిస్తున్నారు. ఒక్కో ఆటో డ్రైవర్ 5 లేక 7 మంది భక్తుల బృందం నుంచి రూ.10 వేలకు పైగా వసూలు చేసినట్లు చెబుతున్నారు. శ్రీనివాసమంగాపురం నుంచి శ్రీవారిమెట్టు చేరుకునే ఒక్కో భక్తుడు నుంచి రూ.500 వసూలు చేశారంటున్నారు. దీంతో శ్రీవారిమెట్టు మార్గం దగ్గరకు భక్తుల భారీగ తరలిరావడంతో అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఆటోలు, కార్లు, బస్సులు భారీగా చేరుకోవడంతో 6 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. మెట్టుమార్గంలో టీటీడీ 3వేల టైమ్ స్లాట్ టోకెన్లు మాత్రమే జారీ చేస్తుండగా.. అక్కడికి 10 వేలకు పైగా చేరుకున్న శ్రీవారి భక్తులు చేరుకున్నారు. అక్కడ కేవలం ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే ఉండడంతో తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమైంది. ఆటో డ్రైవర్లు స్వలాభం కోసం ఇలా చేస్తుంటే.. సామాన్య భక్తులకు తిప్పలు తప్పడం లేదు.

వాస్తవానికి శ్రీనివాస మంగాపురం నుంచి శ్రీవారి మెట్టు వద్దకు వెళ్లడానికి ఆర్టీసీ బస్ సర్వీసు ఉంది. ఫ్రీ బస్ సర్వీసు కూడా ఉంది. కానీ, ఆటోవాలాలు చెప్పే మాయమాటలు విని కొందరు ఎక్కువ డబ్బులు చెల్లించి ఆటోలు ఎక్కుతున్నారు. తీరా శ్రీవారి మెట్టు వద్దకు వెళ్లేసరికి ట్రాఫిక్ జామ్. శ్రీవారి మెట్టు వద్ద జారీ చేసే టోకెన్ల సంఖ్య మూడు వేలే కాబట్టి.. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది



వాహనాలన్నింటినీ ఒకేసారి పంపడం లేదు. శ్రీవారి మెట్టుకు దాదాపు కిలోమీటర్ దూరంలో బారికేడ్లు అడ్డం పెట్టి ఆపుతున్నారు. క్యూలైన్ ఖాళీ అయిన తర్వాత మళ్లీ కొన్ని వాహనాలను వదులుతున్నారు. దీంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. శనివారం ఉదయం ఇదే పరిస్థితి అక్కడ కనిపించింది. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అరగంటకు పైగా ట్రాఫిక్‌ను ఆపడంతో.. దివ్య దర్శనం టోకెన్లు ఇప్పిస్తామని నమ్మించి భక్తులను తీసుకొచ్చిన ఆటోవాలాలు.. వాళ్లను అక్కడే దించేసి వెనక్కి వెళ్లిపోతున్నారు. తీరా అక్కడ దిగాక దివ్య దర్శనం టోకెన్లు దొరుకుతాయో లేదో తెలియని పరిస్థితి. 3వేల దివ్య దర్శనం టోకెన్ల కోటా అయిపోతే.. మళ్లీ కొండకు వెళ్లి సర్వదర్శనం చేసుకోవాల్సిందే. మరోవైపు, గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోవడంతో కొంతమంది భక్తులు అసహనానికి గురవుతున్నారు. ఈ విషయంలో టీటీడీ కలుగజేసుకుని ఒక పరిష్కారం ఆలోచించాలని భక్తులు కోరుతున్నారు.

# భూమికి జీవం వినూత్న సేంద్రియ ఎరువులు

## రైతు బడి అగ్రి షో లోఆకట్టుకున్న వినూత్న అగ్రోటెక్ ఉత్పత్తులు

**ఆళ్లగడ్డ ఉదయంన్యూస్:**




భూమికి జీవం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి వారి సేంద్రిఏరులతోపాటు జీవన ఎరువులు ద్వారా రైతన్నల ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వినూత్న త్న ఆగ్రోటెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ ఎం .చిన్న కేశవ, నాగారాజు, ఎస్ ఓ.ఉదయ రెడ్డి ,హరి డి ఎండి టీం . బిల్లా రాజేష్ యాదవ్ ,ప్రవీణ్ ,వినీత్ పవన్ , దంస్ల లు పేర్కొన్నారు. శనివారం రైతు బడి అగ్రీ షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్న అగ్రోటెక్ ఎల్ పి వారి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మాట్లాడుతువినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి సేంద్రియ జీవన ఎరువులు రైతన్నలకు ఎంతో ఉపయోగకరమని మంచి పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. అనంతరం వినూత్న అగ్రో టెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు యంత్రాలను ప్రదర్శించటం పట్ల రైతు సోదరులు కొత్త వరవడితో నూతన టెక్నాలజీతో , మరియు ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువులు ఉపయోగించుకుంటూ అధిక దిగుబడును సాధించేందుకు వీలవుతుందన్నారు. అలాగే తమ సంస్థ ఉత్పత్తులైన సేంద్రియ ,జీవన ఎరువుల వాడటం వల్ల అధిక దిగుబడును సాధ్యమై అన్నదాతల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు దోహదపడతాయి అన్నారు.పంటల తెగుళ్ళు తట్టుకుని అధిక దిగుబడి సాధించేందుకు వీలవుతుందన్నారు. వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు అగ్రికల్చరల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, ఆంగ్ల మాధ్యమంలో చదువుటకు ఒక మంచి అవకాశం.

**ఉదయం న్యూస్.శిరివెళ్ల**



స్థానిక ఆదర్శ పాఠశాల సిరివెళ్లలో ఆరవ తరగతి లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం. ఆరో తరగతి లో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ పరీక్ష కలదు. 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, ఆంగ్ల మాధ్యమంలో చదువుటకు ఒక మంచి అవకాశం.ఈ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష కలదు. ఈనెల 25వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొన గలరు.ఓసి, బీసీలకు 150 రూపాయల రుసుము ఎస్సీ ఎస్టీలకు 75 రూపాయల అరుసుమ చెల్లించి ఆన్లైన్లో ఏదైనా నెట్ సెంటర్లో లేదా స్మార్ట్ ఫోన్ లో
దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకున్న తర్వాత దరఖాస్తు ఫామ్ ఆన్లైన్ లోనిది తెచ్చి స్థానిక ఆదర్శ పాఠశాల సిరివెళ్లలో అందించవలెను. వివరముల కొరకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐశ్రత్ బేగం గారిని సంప్రదించవచ్చు. మొబైల్ నెంబర్ 9490117206. ధన్యవాదములు. ఇట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల బృందం.

# రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం:

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి, ఉదయం న్యూస్**



రైతు బడి అగ్రి షో ను ప్రారంభించిన మంత్రిసాగులో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తున్న చంద్రబాబురాయలసీమకు కృష్ణా జలాల తీసుకొచ్చిన ఘనత టీడీపీదేవ్యవసాయంలోకి యువత రావాలి. రైతు ద్రోహి జగన్, మంత్రి సవిత ఫైర్అనంతపురం రాప్తాడు వ్యవసాయంలో సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు సాధించొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సాగులో సాంకేతికకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్య మిస్తున్నారన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాప్తాడులో శనివారం నుంచి రెండ్రోజుల పాటు జరిగే రైతు బడి-అగ్రి షో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ తో కలసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ. మారుతున్న కాలనుగుణంగా వ్యవసాయంలోనూ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఒక వైపు మానవ వనరులు కొరత వేధిస్తున్న సమయంలో సాంకేతికను వినియోగించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వ్యవసాయంలో సాంకేతికకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇప్పటికే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగిస్తున్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ, హార్టీకల్చర్ అధికారులు సాంకేతిక వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం..

రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. రాయలసీమకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లోనూ సాగు, తాగునీరందిచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అసంపూర్తిగా నిలిచిపోయిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు కూడా ఇటీవలే ప్రారంభించామని గుర్తు చేశారు. 80 వేల కోట్లతో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రమంతా సస్యశ్యామలమవుతుందన్నారు.

శ్రీరామ్ కు అభినందనలు:

రైతు బడి-అగ్రి షో కార్యక్రమం పేరుతో వ్యవసాయంలో సాంకేతిక పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ ను మంత్రి సవిత అభినందించారు. యువత వ్యవసాయంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు పరిటాల శ్రీరామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖాధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు సదస్సులో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి సవిత సందర్శించారు. డ్రోన్లు, ట్రాక్టర్లను పరిశీలించారు. అధిక దిగుబడులిచ్చే టమాటా నారును, మామిడి, ఇతర మొక్కలను తిలకించారు.

## రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్ధిపేట కల్లెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశు వుల కొనుగోలు యూనిట్స్ ను, యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ చేయడం జరిగింది.
2024-25 ఆర్థిక సం,, లో రూ. 895.61 కోట్ల యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను అందించవలసి ఉండగా రూ. 831.98 కోట్ల రుణాలను అందించడం జరిగిందని మిగిలిన రూ. 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్,7 లోపు అందించి అన్ని మండలాలు 100% టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశిస్తూ, మెప్మా ఉద్యోగులు కూడా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్.హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగింది మరియు టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం సూచించడం జరిగింది.
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం మరియు స్త్రీ నిధి స్టాఫ్ ను ఆదేశించడం జరిగింది.
డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ను జిల్లా లో మొదరి వరుస లో ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బ్యాంకు లో సబ్మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్ సకాలములో అందించి ఎద్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్ స్తిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు గారు, పి.డి డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



సైబర్ క్రైమ్ నేరాలకు గురైతే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ కి పిర్యాదు చెయ్యండి
ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు క్రిప్టో బిట్ కాయిన్ ఫ్రాడ్, పరమిడ్ మల్టీ లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్, జంప్డ్ డిపాజిట్ ఫ్రాడ్,నకిలీ విద్యుత్ బిల్లుల మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, రుణ యాప్ల మోసాలు,ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్,నకిలీ వెబ్ సైట్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే www. cybercrime. gov.in లేదా సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 పిర్యాదు చేయాలని తెలిపారు.
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈవారం రోజులో జరిగిన కొన్ని సైబర్ నేరాలు:
ఒక వ్యక్తికి ఒక అపరిచిత వ్యక్తి నుండి మెసేజ్ రావడం జరిగింది ఈ మెసేజ్ లో భాగంగా వ్యక్తి యొక్క ఆర్థిక సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారని చెప్పి వ్యక్తి దగ్గర నుండి 30 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి ఆర్బిఐ నుంచి కాల్ చేస్తున్నామని చెప్పి ఇన్సూరెన్స్ పెండింగ్ ఉందని చెప్పి వాట్సాప్ లో ఒక లింక్ పంపించగా బాధితుడు ఆ లింక్ క్లిక్ చేసి క్రెడిట్ కార్డు ఎంటర్ చేయడంతో 50,000 రూపాయలు నష్టపోయాడు.
సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఎస్బిఐ రివైట్ పాయింట్స్ రీడింగ్ కోసం అని చెప్పి ఒక ఏపీకే ఫైల్ రావడంతో దాన్ని క్లిక్ చేసి అందులో ఎస్బిఐ నెట్ బ్యాంకింగ్ డీటెయిల్స్ లాగిన్ దానితో పాటు ఓటి ప్రింటర్ చేయడంతో 5000 నష్టపోయాడు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఒక అన్న నెంబర్ నుంచి హైజిన్స్ కోసం అని చెప్పి ఎస్బిఐ క్రెడిట్ కార్డు సంబంధిత యాప్ పంపిస్తున్నామని చెప్పడంతో బాయదురా ఇన్స్టాల్ చేసుకుని అతని యొక్క క్రెడిట్ కార్డు డీటెయిల్స్ మరియు ఓటీపీ షేర్ చేసుకోవడంతో 20,000 రూపాయలు నష్టపోయాడు.



## నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు..

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న : సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప:శిరివెళ్ళ :-మండల పరిధిలోని కోటపాడు గ్రామ పంచాయతీ లో సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప సొంత నిధులతో స్థానిక గిరిపురం బీసీ కాలనీలో చేతి పంపు కు మరమ్మత్తులు చేయించి నీటి సమస్య ను పరిష్కరించారు..మరమ్మతులకు గురై నీటి సమస్య తో చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప దృష్టికి బీసీ కాలనీ లోనీ ప్రజలు తీసుకెళ్లారు.ఈ సమస్యను సర్పంచ్ డీజీపీ దృష్టిలో ఉంచుకొని వెంటనే తన సొంత నిధులతో చేతి పంపుకు దగ్గర ఉండి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయిసర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప గ్రామానికి చేసే సేవలు మరువలేనివని , ఇలాంటి సర్పంచ్ మాకు ఉండడం మా అదృష్టమని గ్రామ పంచాయతీ ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉందని తెలిసిన వెంటనే కేవలం 24 గంటల లోపలే పరిష్కరిస్తున్నామని , సమస్యల రహిత గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తమ కు తెలియజేయాలని ప్రజలకు తెలిపారు.ప్రస్తుతానికి వేసవి కాలం సమీపిస్తున్న వేల ప్రజలంతా వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి వెళ్లాలన్నారు.ప్రజలకు సేవ చేసేందుకే మేము ఇక్కడ ఉన్నామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో రాజకీయ సీనియర్ నాయకులు , గ్రామ ప్రముఖులు వంకదార సుబ్బ సత్య నారాయణ , పంచాయతీ కార్యదర్శి మనోహర్ , గ్రామ ప్రజలు , బీసీ కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**రాయచోటి ,ఫిబ్రవరి 22: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ రాత పరీక్షలను నిర్దిష్ట ప్రణాళిక మేరకు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం రాయచోటి కలెక్టరేట్ నందలి తన ఛాంబర్ లో జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై ఆర్ ఐ ఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో... జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 49 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఉంటాయన్నారు.విద్యార్థులందరూ అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మొదటి సంవత్సరం 14855 మంది, రెండవ సంవత్సరం 13747 మంది, మొత్తంగా 28602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నారని చెప్పారు. వీరితోపాటు 2156 మంది ఒకేషనల్ విద్యార్థులు కూడా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్కు ఆస్కారం లేకుండా చూడాలని, కాపీయింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్, జెరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో విద్యార్థులు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాలు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అలాగే మండలానికి ఒక అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లెందుకు అన్ని రూట్లలో సకాలంలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ వారిని, కస్టడీలో ఉన్న ప్రశ్నాపత్రాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని పోస్టల్ శాఖకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి, డిఆర్ఓ మధుసూదన్ రావు, డీఈవో సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు ఎం.ప్రకాష్, ఎన్.అమరేంద్ర కుమార, ఓ.నాగ సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య, ఆర్టీసీ, తపాలా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణం బైపాస్ రోడ్డు నందు వాగు ఆక్రమిత ప్రభుత్వ భూమి వెంటనే స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.రాయచోటి పట్టణం బైపాస్ రోడ్డు నందుగల ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించారు. బైపాస్ రోడ్డు నందు గల రాయచోటి గ్రామ పొలం సర్వేనెంబర్ 592 "వాగు" భూమిగా స్వభావం కలిగి ఈ నెంబర్ నుండి సర్వేనెంబర్ 996/2%దీ% విస్తీర్ణం 1.62 సెంట్లు, సర్వే నెంబర్ 997 విస్తీర్ణం 8.34 సెంట్లు మరియు 1003 నందు 3.93 సెంట్లు ఉన్నట్లు తహశీల్దార్ నరసింహ కుమార్ కలెక్టరుకు వివరించారు. ఈ భూములపై దరఖాస్తు పట్టాలు ఇచ్చినట్లు రికార్డ్స్ నందు లేవని, అయినను భ్రమలో క్రయవిక్రయాలు జరిగినట్లు తెలుస్తోందన్నారు.

## నేషనల్ గ్రీన్ కాప్స్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి (ఐఏఎస్) ఆకస్మికంగా తనిఖీ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ వైపిపీఎం ప్రభుత్వ పాఠశాలను శనివారం నేషనల్ గ్రీన్ కాప్స్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి (ఐఏఎస్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని డైరెక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ క్యాప్స్ అధికారులు సత్యనారాయణ, ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి శోభా వివేకపతి, పాఠశాల హెచ్ఎం వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం

**విజయవాడ, ఉదయం న్యూస్**



వెటర్నరీ కాలనీలో స్టూడియో 9 పేరున స్పా ముసుగులో వ్యభిచారం జరుగుతుందిపక్కా సమాచారం 20 మంది మహిళ లు 11 మంది విటులు ఒక మేనేజర్ నీ అరెస్టు చేశాము.ఉత్తర భారత దేశమైన హిమాచల్ ప్రదేశ్ ఢిల్లీ ఉత్తరప్రదేశ్ నుంచి మహిళలను తీసుకువచ్చారు ఆన్లైన్ ద్వారా విటులకు గ్యాలం వేస్తున్నారు, యూనే సెక్స్ సలూన్ పేరుతో క్రాస్ మసాజ్ లకు నిర్వహిస్తున్నారు.స్టూడియో 9 స్పా ఓనర్ చలసాని భార్గవ్ స్పాను నిర్వహిస్తున్నారని మేనేజర్ శ్యామ్ స్టేట్మెంట్ ఇచ్చాడు.సీసీ కెమెరాలు, హై సెక్యూరిటీ లాక్ డోర్లను స్పా సెంటర్ కు ఏర్పాటు చేసి పోలీసుల రాకను ముందుగానే గమనిస్తున్నారు.గతంలో అనేకసార్లు వీరిని హెచ్చరించాము,విజయవాడ నగరంలో స్పా పేరుతో క్రాస్ మసాజులు చేసేవారిపై ప్రత్యేక దృష్టి సారించాము ఒక యూట్యూబ్ ఛానల్ కు కూడా చలసాని భార్గవ్ నిర్వహిస్తున్నట్లుగా సమాచారం ఉంది.యూట్యూబ్ ఛానల్ ఉద్యోగులు ఎవరిని మేము అదుపులోకి తీసుకోలేదు విచారణ చేయలేదుచలసాని ప్రసన్న భార్గవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు త్వరలోనే అతనిని పట్టుకుంటాం ప్రత్యేక టీం తో నిఘా ఉంచాము.ఈ కేసుకు సంబంధించి మరింత ఇన్వెస్టిగేషన్ చేసి నిందితులను అరెస్టు చేస్తాముఒక పేరున లైసెన్సులు తీసుకొని మరొక వ్యక్తులు స్పా సెంటర్లు నిర్వహిస్తున్నారు.చలసాని భార్గవ్ కె స్పా సెంటర్ కు సంబంధం లేకపోతే తప్పించుకు తిరగవలసిన అవసరం లేదు. FIR NO. 67/2025....BNS 143, 2, 1442, 143 others 3,4,5/7 itp act గా కేసు నమోదు చేశాం.

# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.

ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్ల ఏర్పాటు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.

ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు.

మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నేడు బోడబండ సమీపంలో వజ్రాల సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామపంచాయతీ నందు బోడబండ సమీపంలో వజ్రాల సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టను ఆదివారం రోజున నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలైన వజ్రకరూరు మండలం పి.సీ ప్యాపిలి గ్రామానికి చెందిన ప్రశాంత్ రెడ్డి, ఉరవకొండ పట్టణానికి చెందిన హెచ్. గంగాధర్ లు తెలియజేశారు.శనివారం రోజున వారు మాట్లాడుతూ 9 లక్షల రూపాయల నిధులతో దేవాలయంను మరియు వజ్రాల సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఆదివారం రోజున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వజ్రాల సుంకులమ్మ ప్రతిష్టను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలు మరియు భక్తులు పాల్గొని వజ్రాల సుంకులమ్మ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోడబండ పుణ్యక్షేత్రం ఆలయ ధర్మకర్త అప్పా వేణు మరియు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టమోటా రైతులకు భరోసా కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



టమోటా సాగు చేసిన రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామ సమీపంలో కురువ గోపాల్ టమోటా పంటలు పరిశీలించి గిట్టుబాటు ధర కల్పిస్తామని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాతన మనోహర్ చౌదరి, తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, తుగ్గలి మండల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొమ్ము వెంకటేష్,మాజీ ఉపాధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి,రాతన కృష్ణమూర్తి చౌదరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,గిరిగెట్ల మల్లికార్జున,జొన్నగిరి జయరాముడు, మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్,కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు,ఆవుల కృష్ణమూర్తి, రైతు సంఘం తాలూకా కార్యవర్గ సభ్యుడు కొత్తూరు చక్రపాణి,ఆవుల వీరాంజనేయులు,దడిపినేని రమేష్, బంగి వీరాంజనేయులు,గిరిగెట్ల బోల రంగస్వామి,శర్మాస్ వలి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఇటుక బట్టీలు

### మట్టి,కాలుష్యం,దుమ్ము,ధూళితో,వాహనదారులకు ప్రమాదాలు తక్షణమే ఇటుకుల బట్టీలను తొలగించాలనీ కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన: ఏఐటీయూసీ




న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు నియోజవర్గంలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల వల్ల వచ్చే మట్టి, దుమ్ము,ధూళి,కాలుష్యం, వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగి ప్రాణాలు వదులుతున్నారని, కాబట్టి తక్షణమే జాతీయ రహదారి పక్కనున్న ఇటుకుల బట్టీలను తొలగించాలని శనివారం రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినూత్నంగా కళ్ళు గంతులు కట్టుకుని నిరసన ప్రదర్శనతో సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగూరుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శు నరసింహారెడ్డి,విజేంద్ర తెలిపారు.

అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 167 జాతీయ రహదారి మరియు ప్రధాన రహదారి అయినా చిన్నాపురం, ముగితి,మంత్రాలయం, ముగితి ఫారం,కోసిగి,ప్రధాన రహదారి కర్నూల్ రోడ్డు లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిల వల్ల మట్టి కల్లుకు దుమ్ము ధూళి పడుతున్న పట్టించుకునే నాధుడు లేరని, ఈ విషయంపై అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏం మాత్రం స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడే చందంగా వ్యవహరించడం జరిగిందని వారు ఆవేదం వ్యక్తం చేశారు.

బట్టీలు కాల్చే సమయంలో పొగతో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతుందని, మంత్రాలయం రహదారిలో సంజీవ్ నగర్ పై భాగంలో ఆరు బట్టీలు నిర్వహిస్తున్నారని, ఇలా ఎమ్మిగనూర్ పట్టణం చుట్టూ 18 ఇటుక బట్టీలు ఉన్నాయని చాలా బట్టీలకు ప్రభుత్వ అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల అండదండలతో నడుపుతున్నారని వారు తెలిపారు. జాతీయ రహదారులపై వచ్చే వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కోల్పోకుండా ఉండాలంటే తక్షణమే జాతీయ రహదారి పక్కనున్న ఇటుక బట్టీలను తొలగించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఇటుకల బట్టీలో 8 మంది కూలీలపై మరణాలపై సమగ్ర విచారణ జరిపించి యజమానులను శిక్షించాలి



## పరాసరేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా శివరాత్రి మహోత్సవాలు...

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ఈవో మునిశేఖర్ ఆలయ అర్చకులు వినోద్ స్వామి గురుకుల్ అన్నారు. తిరుపతి రూరల్, తిరుచానూరు వద్దగల యోగిమల్లవరం గ్రామంలో వెలసి ఉన్న మహిమాన్వితమైన కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను ప్రతి ఏటా కనుల పండువగ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి జరగనున్న నేపథ్యంలో ఆలయాన్ని సుందరికరించే పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వినోద్ గురుకుల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీ ఉదయత్పూర్వం 2.30 గంటలకు ప్రత్యేక అభిషేకంతో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మధ్యాహ్నం 2.00 నుండి 4.00 వరకు అభిషేకాలు ఉంటాయని అలాగే రాత్రి 10 నుండి స్వామి వారికి నాలుగు పర్యాయాలు రుద్రాభిషేకాలు ఉంటాయని అన్నారు. 27వ తేదీ న ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఉంటుందని అలాగే స్వామి అమ్మవార్లకు 28వ తేదీన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది అని అన్నారు.

కళ్యాణోత్సవం లో పాల్గొనే వారికి స్వామి అమ్మవార్ల ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. కావున భక్తులందరూ మహాశివరాత్రి ఉత్సవంలో పాల్గొ ని శివయ్య కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది మురళి, ఆదినారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ గ్రీన్ కాప్స్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ వైపిపీఎం ప్రభుత్వ పాఠశాలను శనివారం నేషనల్ గ్రీన్ కాప్స్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి (ఐఏఎస్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని డైరెక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ క్యాప్స్ అధికారులు సత్యనారాయణ, ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి శోభా వివేకపతి, పాఠశాల హెచ్ఎం వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల బాదుడు మాని, ప్రజలకు సౌకర్యాలు కల్పించండి.

**పన్నుల బాదుడు మాని, ప్రజలకు సౌకర్యాలు కల్పించండి. గతంలో అక్రమంగా తీర్మానం చేసిన చెత్త సేకరణ పన్ను రద్దు చేయాలి. అలాగే వార్డులలో అనవసరపు బోర్లు, వన్ ఇంచ్ పైపులైన్ల అవినీతి పై చర్యలు తీసుకోవాలి.**

**ఉదయం న్యూస్ వనపర్తి**



అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా.

ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ,పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా గతంలో పక్క రాష్ట్రం %ూూ% లో చెత్త పన్ను సేకరణ పై పన్ను విధిస్తే ఇక్కడున్న మున్సిపాలిటీ కూడా తీర్మానం చేయడం జరిగింది. వీరిని చూసి అక్కడక్కడ చెత్త పన్ను సేకరణ పనులు వేయడం జరిగింది. కానీ ప్రభుత్వం మారాక గద్వాల్, మహబూబ్నగర్లలో చెత్త పన్ను సేకరణ ఎత్తివేశారు. ఇప్పుడు పక్క రాష్ట్రం ఏపీలో కూడా నూతన ప్రభుత్వం చెత్త సేకరణ పనులు ఎత్తివేసింది. మరి వారిని చూసి చెత్త సేకరణ పనులు వేసిన మన వనపర్తి మున్సిపాలిటీలో అలాగే ఉన్నది. అదీకాక ఒక ఇంట్లో ఐదు పోర్షన్లు ఉంటే ఐదు పోర్షన్లకు టాక్స్ వసూలు చేస్తూ అవినీతికి పాల్పడ్డారు. గతంలో మేము పలుమార్లు కలెక్టర్ కి ,మిగతా అధికారులకు విన్నవించుకున్నాము. కనుక చెత్త సేకరణను వెంటనే రద్దు చేయాలని, ప్రజలపై అదనపు భారం ఎత్తివేయాలని, కలెక్టర్ కి ఎమ్మెల్యే కి డిమాండ్ చేస్తున్నాము.

కౌన్సిల్ ముగిసే ముందు జేబులు నింపుకోవడానికి ఇష్టానుసారంగా బోర్లు వేసి, ప్రతి వార్డ్ లో ఐదు లక్షల వరకు 1 ఇంచ్ పైపులైన్లు వేసుకునేందుకు తీర్మానం చేశారు దానివలన వనపర్తి లోని ఇళ్లలో బోర్లన్ని ఎండిపోతాయి. ఈ అవినీతిపై విచారణ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్, వేణు, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉపయోగ పనులపై అధికారులు దృష్టి సారించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మేఘారెడ్డి.వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు .అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి, వ్యవసాయ శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మాత్యులుజూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి గతో కలిసి శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారూ. అనంతరం వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.అందుకు ఆయన సానుకులంగా స్పందించారు. ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారూ. అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు

# పి కుంట వద్ద నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు



**పి కుంట వద్ద నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం పేదలకు ఇంటి పట్టాలుఇవ్వమంటే-కట్టుకున్న గూడులను కూల్చి వేస్తాం అని బెదిరించడం సరికాదు రెవిన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం.... సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళు,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు శనివారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యాఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని

వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ -టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, లక్షుమ్మ కె.పెంచలయ్య లక్ష్మయ్య సుప్రజ రమాదేవి ప్రభాకర్ దీక్షలో కూర్చున్న వారు ..శివ, ఓబులమ్మా బిబి సుధాకర్, షఫీ మరో 20మంది కూర్చున్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఆలయంలో చోరీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ కు అత్యంత సమీపంలో ఉన్న గోపవరం మండలం గోపవరం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది ఆలయం లోని హుండీ కొందరు దొంగలు తీసుకువెళ్లి సమీపంలోని పొలాల్లో పడవేసి హుండీలోని దాదాపు లక్ష రూపాయల పైగా నగదు చోరీ చేసినట్లు గ్రామస్తులు స్వామి భక్తులు తెలిపారు విషయం తెలియడంతో గ్రామస్తులు భక్తులు వచ్చి ఆలయంలో ఇంకా ఏమైనా చోరీ జరిగిందా అని పరిశీలించారు



కడపజిల్లా,గోపవరం మండలం పెద్దగోపవరం గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో హుండీ దొంగిలించిన దుంగగులు.అందులో ఉన్న సొమ్మును దొంగిలించి ఆలయం వెనుకల పొలాల్లో హుండీని పడేసి వెళ్లారు.

# గెలిచిన వెంటనే ప్రభుత్వం పై యుద్ధం స్టార్ట్ చేస్తాం..?

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నమ్మక ద్రోహానికి పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివినాకు మంత్రి పదవి ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యంఅందు కోసం ఎందాకైనా తెగిస్తా రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం,బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్,

ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోస పోదామా?

బీజేపీ అంటేనే బీసీల పార్టీ

నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి,

నమ్మక ద్రోహం నయవంచనకు పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సి ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి.

బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా. 2 లక్షల 25 వేల ఓట్లకు పైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం.

ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు

ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే. ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక అప్పుల పుట్టక గతిలేక, ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకుముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే ఆదాయ మంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది. ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది. ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే.

నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు?

మీ కోసం జైలుకు పోయిందెవరు? మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం, డీఏల కోసం, బదిలీలు, ప్రమోషన్లు, గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొందెవరు బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హిందీ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన పోరాడిన ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు. నాకు ప్రజలే ముఖ్యం వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం. అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం

ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ భారీ మెజారిటీతో గెలిచి తీరాలి అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా.

# నేడు యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి పయనం కానున్నారు ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయింది. నేడు యాదగిరిగుట్ట కు సీఎం రేవంత్ రెడ్డి వెళతారు. స్వర్ణగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణలో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ మేరకు కుటుంబంతో వెళ్లే ఛాన్స్ ఉంది. ఇక అటు యాదగిరిగుట్ట కు కేసీఆర్ కూడా వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. యాదగిరిగుట్ట మహాకుంభాభిషేకం కార్యక్రమానికి తెలంగాణ మొట్ట మొదటి కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు కూడా రావాల్సిందిగా కేసీఆర్‌ను కలిసి ఆహ్వానించారు యాదగిరిగుట్ట ఆలయ పూజారులు, అధికారులు. ఈ నెల 23న ఆలయ స్వర్ణవిమాన గోపురానికి మహా కుంభాభిషేకం ఉండనుంది. మార్చి 1 నుంచి 11 వరకు శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ తరుణంలోనే యాదగిరిగుట్ట మహాకుంభాభిషేకం కార్యక్రమానికి తెలంగాణ మొట్ట మొదటి కేసీఆర్‌కు ఆహ్వానం అందింది.అయితే కేసీఆర్ కట్టిన గుడికి ప్రతిపక్ష హెూదాలో ఆయన వస్తారా లేదా అనేది చూడాలి.

# గత 10 ఏళ్ల పరిపాలన పై చర్చిద్దాం రండి: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ చర్చలో నేను ఓడితే ముక్కు నేలకు రాస్తా సీఎం రేవంత్ రెడ్డి, ఘాటు వ్యాఖ్యలు

నారాయణపేట, ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పేదవాడి ఆత్మ గౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని గుర్తు చేశారు. పది సంవత్సరాలు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే ఏనాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత కూడా ఈ జిల్లా కు న్యాయం జరగలేదని విమర్శించారు.కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించు కుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు, గతంలో కొందరు సీఎం లు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదని రేవంత్? ఆరోపించారు.

నెట్టెంపాడు, భీమ, సంగం బండం, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పది సంవత్సరాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ ఏపీ సీఎం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదని తెలిపారు.

వైఎస్సార్, జగన్ పోతిరెడ్డి పాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకు పోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని విమర్శించారు. ఓడితే ముక్కు నేలకు రాస్తా? తన మీద పగతో మక్తల్ నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశా రని సీఎం ఆరోపించారు.

ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారని, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రి గా నేను సిద్ధమని, గత పదేళ్ల పాలన పై చర్చిద్దామని, ఈ చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు.

పది సంవత్సరాల్లో ఏమీ చేయని వాళ్లు ఏడాది లోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారని, పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోసగాళ్ల మాటలు విని భూసేకర ణను అడ్డుకోవద్దని సూచించారు.

భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నారు. 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు.

12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీఆర్?ఎస్? రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎంగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలన పై చర్చిద్దాం. రండి, ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు మేము ప్రయత్నిస్తుంటే, చేతకాని వాళ్లు మమ్మల్ని అడ్డు కుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా వాక్యానించారు.

# 26 నుండి బోడబండ పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం... ధర్మకర్త అప్పా వేణు

**తుగ్గలి:ఉదయం న్యూస్**



మండల పరిధిలోని గల ఉప్పర్ల గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు ఫిబ్రవరి 26వ తేదీ నుండి ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీ బుధవారము ఉదయం శ్రీ అప్పా చంద్రశేఖర్ గారి ఇంటి నుండి స్వామి వారి ఆభరణములు శ్రీ పక్కీరప్ప స్వామి దేవస్థానమునకు చేరుతాయని, బుధవారము సాయంత్రం శ్రీ బోడబండ పక్కిరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి గారి ఉత్సవమూర్తులు అప్పాసంజీవులు,అప్పా రవి,అప్పా లక్ష్మీ నారాయణ గార్ల ఆధ్వర్యమున అప్పా వెంకటరాముని ఇంటి నుండి ఊరేగింపు జరిగినపిమ్మట బోడబండ దేవస్థానమునకు చేరుతాయనితెలియజేశారు.27వ తేదీ గురువారము ఉదయం 8-00 గం.లకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగా స్నానం నిర్వహిస్తారని,అనంతరం 11-00 గంల నుండి పెరవలి గ్రామము గవ్వల గురునాథము,మొగలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు గార్లచే అన్నదాన కార్యక్రమము జరుగునని,గురువారం సాయంత్రం 5-00 గం.లకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి శ్రీ ఆంజనేయులు తాత గార్ల రథోత్సవము శ్రీ అప్పా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతుందని వారు తెలియజేశారు. 28వ తేదీ శుక్రవారము శ్రీ స్వామి వారి హుండి అప్పా వేణు (ధర్మకర్త),అప్పా నారాయణ స్వామి,అప్పా సత్యన్న, అప్పా వెంకట రాముడు,అప్పా వెంకటేశ్,అప్పా సురేష్ గార్ల ఆధ్వర్యంలో లెక్కించబడునని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు. మహాశివరాత్రి వేడుకలకు భక్తాదులందరు విచ్చేసి శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త అప్పా వేణుతెలియజేశారు.

# యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహణ..?

**విజయవాడ, ఉదయం న్యూస్**



విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్ లోని ఓ స్టూడియోపై పోలీసుల దాడి

10 మంది మహిళలు, 13 మంది విటులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారుగా గుర్తింపు.

చలసాని ప్రసన్న భార్గవ్ యూట్యూబ్ ఛానల్ ను అడ్డం పెట్టుకుని స్పా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం, ప్రస్తుతం పరారీలో ఉన్న భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మాచవరం పోలీసులు.

# తెలంగాణలో 8 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.

ఈ తాజా బదిలీల్లో పలువురు ఉన్నతాధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించడంతో పాటు, కొన్ని కీలక విభాగాలకు అదనపు బాధ్యతలు కేటాయించారు.

తెలిసిన వివరాల ప్రకారం:

కె. సురేంద్ర మోహన్ సహకార కమిషనర్‌గా నియమితులయ్యారు. అదనంగా మార్కెటింగ్ డైరెక్టర్ హెూదాను కూడా చేపట్టనున్నారు.

ఎల్. శివకుమార్ ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన శివకుమార్ ను సాధారణ పరిపాలన శాఖ లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఆర్.వి. కర్ణన్ ప్రస్తుతం ఉన్న బాధ్యత లతో పాటు ఆరోగ్యశ్రీ సీఈవో హెూదా కూడా కలిగిన అధికారి కానున్నారు.

కె. హరిత వాణిజ్య పన్నుల డైరెక్టర్ గా బాధ్య తలు చేపట్టనున్నారు.

యాస్మిన్ బాషా ప్రస్తుత బాధ్యతలకు తోడు విత్తనా భివృద్ధి సంస్థ డైరెక్టర్ హెూదాను కూడా నిర్వహించనున్నారు.

కె. చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ ఎండీ గా అదనపు బాధ్య తలు అందుకోనున్నారు.

సంచిత్ గంగ్వార్ వనపర్తి అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను నారాయణపేట అదనపు కలెక్టర్ గా బదిలీ చేశారు. బి. శ్రీనివాస్ రెడ్డి టెక్స్‌టైల్స్, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డిని మాతృసంస్థకు తిరిగి బదిలీ చేశారు.

# పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం: డిప్యూటీ సీఎం బట్టి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది
రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది ఆ మేరకు భద్రత పెరగాలి

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు.

తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హెూం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో



దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నాయి అన్నారు. అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను నెరవేర్చే వారే చట్టాలను నీరు కారిస్తే ఎలా.?

రక్షక భటుక మీకు ఇది తగునా

నిందితుడు రక్షణ భటుడు

అయినందుకు అంత నిర్లక్ష్యమా

దేవనకొండ ఫిబ్రవరి 22 ( ఉదయం న్యూస్)



మండల కేంద్రంలోని బోయ సరోజ అనే ఒక ఒంటరి మహిళ ఇంటిలోకి బలవంతంగా చొరబడి మహిళపై ఓ పోలీసు అధికారి దాడి చేసి ఒంటి మీద ఉన్న నగులు, ఇంట్లో ఉన్న నగదు, చెక్ బుక్ లు తీసుకువెళ్లిన విషయం అందరికీ విధేయతమే కానీ దాదాపు 20 రోజులు పైన అయినప్పటికీ కేసు నమోదు చేయని దేవనకొండ పోలీస్ బాస్. ఈ సంఘటన జనవరి 28 తారీకున జరిగినప్పటికీ దేవనకొండ సీఐ కేసును నీరు కారుస్తూ కేసు కట్టకుండా నిర్లక్ష్యం వహించాడంటూ బాధితురాలు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే దేవనకొండ మండలం కేంద్రంలోని స్థానిక ఒంటరి మహిళ బోయ సరోజ ఇంటిపై కౌతాళం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ కానిస్టేబుల్ దాడి చేసి దాదాపు 20 రోజులు అయినప్పటికీ కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆమె ఫిర్యాదు పై స్పందన కరువైంది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసిన ఆమె ఫిర్యాదు పై ఎలాంటి స్పందన లేదు. విసుకు చెందిన బాధిత మహిళ హైకోర్టును ఆశ్రయించగా స్థానిక దేవనకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ జనవరి 28వ తారీఖున ఈ సంఘటన జరిగితే అదేరోజు నేను స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని కానీ నా ఫిర్యాదు పై సీఐ ఎలాంటి చర్యలు చేపట్టలేదని తూతూ మంత్రంగా నా ఫిర్యాదు పై వ్యవహరించారన్నారు. నాకు ఎక్కడ న్యాయం జరుగుదని నేను హైకోర్టుకి వెళ్లిన తర్వాత తర్వాత ఈ నెల 17వ తారీఖున సోమ్లా నాయక్ పైన కేసు నమోదు చేశారన్నారు. కానీ జనవరి 28వ తారీఖున నా పైన దాడి జరిగితే ఈనెల 17వ తారీఖున దాడి జరిగినట్టు వారే ఒక అర్జిని తయారు చేసుకుని నా ప్రమేయం లేకుండా నా సంతకాలు కూడా ఫోర్జరీ చేసుకొని కేసు నమోదు చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. దీంట్లో ముద్దయి ఒకే డిపార్ట్మెంట్ కు చెందిన వ్యక్తి కాబట్టే అతనును తప్పించాలని ఉద్దేశంతోనే ఈ విధంగా చేసింటారని ఆమె ఆరోపించారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కాదు అనే చెప్పే పోలీసు బాసులే చట్టాల్ని ఇలా నీరు కారుస్తుంటే సామాన్య ప్రజలకు ఎలా న్యాయం జరుగుతుందని ఆమె వాపోయారు. నాకు నా కుమారునికి హెడ్ కానిస్టేబుల్ సోమ్లా నాయక్ నుండి మరియు వారి కుటుంబం నుంచి మాకు ప్రాణ హాని ఉందని వారి నుండి మాకు రక్షణ కల్పించాలని ఆమె పోలీసులను ప్రాధేయపడింది.

అలాగే సోమ్లా నాయక్ దౌర్జనంగా ఇంట్లోకి

చొరబడి నా నుండి బలవంతంగా తీసుకెళ్లిన పది తులాల బంగారం, లక్ష రూపాయలు నగుదు, చెక్కుబుక్కులు ను అతను నుండి పోలీసులు స్వాధీనం చేసుకొని నాకు ఇప్పించి నన్ను నా కుమారుని చంపడానికి ప్రయత్నం చేసిన ఆ పోలీస్ కానిస్టేబుల్ ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని బాధితురాలు, తన కుమారుడు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిఎంసి కమిటీ మెంబర్ వారికూటి హన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలో ఎస్సీల అభివృద్ధి శూన్యం

సంఘమిత్ర చైర్మన్ సొద్దల పెంచలయ్య ఆవేదన..!

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం ఏర్పడి దాదాపు 20 సం,, అవుతున్నా దళితుల అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పేదరికం. దారిద్ర్యం. అంటరానితనం తిష్టి వేసుకొని తాండవిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ మండలం, సి. కొత్తపల్లి సి.ఆర్. నగర్ లో 2.వ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సంఘమిత్ర సంస్థ చైర్మన్ సొద్దల పెంచలయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూములు విశాలంగా ఉన్నందున కబ్జాదారులు యదేచగా కబ్జాచేస్తూ వందల ఎకరాల భూములు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. బద్వేల్ నియోజకవర్గం లో బద్వేల్ పట్టణం అభివృద్ధి అయిందంటే దానికి కారణం కమ్యూనిస్టు పార్టీ లేనని ఇల్లు లేని నిరుపేదలకు ఎవరు చేయలేని పని కమ్యూనిస్టులు అనేక కాలనీలు నిర్మాణం చేసి బద్వేల్ పట్టణం విస్తరించడానికి కారకులైనారని కొనియాడారు. వారి పోరాటాలన్నీ పేదల కోసమే అని అందులో భాగంగానే ఈ సీ. కొత్తపల్లి గ్రామ పొలంలో వారు భూ పోరాటం చేశారని కానీ ఇది ఓర్చుకోలేని కొంతమంది వీటిని కూల్చాలని కుట్ర చేస్తున్నారని అదే జరిగితే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోరాటంలో పేదలు. దళితులు. గిరిజనులు. ఎక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టే అధికారులు స్పందించడం లేదని ఇది అంటరానితనం కాదా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ పునరావాసం ఏర్పాటు చేసుకోని ఉన్న పేద ప్రజలకు ఇట్టి పట్టాలు. కరెంటు. నీళ్లు. మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో సంఘమిత్ర ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు.ప్రజా సంఘాలు.దళిత సంఘాలు తో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. దీక్షలు లో కూర్చున్నవారు (1) కె. బాలస్వామి. (2) ఎస్. కొండయ్య.(3) జె .విజయ్ (4) జి. రామ లక్ష్మమ్మ(5)జి. కమలమ్మ (6) బి.రాజేష్.(7) ఎస్ .మరియమ్మ (8)జి.రాజక్క(9 )జి .కుమారి (10) జి. ఆదిలక్ష్మి (11)కె.పీరమ్మ (12) ఎస్. వెంకట లక్ష్మమ్మ. (13)ఎన్. అంకయ్య(14)సి. పుల్లమ్మ (15) బి.నారాయణ(16)కె. వెంకటసుబ్బయ్య.(17) ఎ. పెద్ద సుబ్బరాయుడు(18 )కె. విజయమ్మ(19) బి. సింహాద్రి.(20) యం. కొండయ్య. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యము సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు పాల్గొన్నారు,

# బోధి పాఠశాలలో వైభవంగా 3వ వార్షికోత్సవ వేడుకలు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 22



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో మూడవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఏ.వి. గురువారెడ్డి విచ్చేసారు. డాక్టర్ ఆదర్శ్, పలువురు ప్రతిష్టాత్మక వ్యక్తులు కూడా హాజరై వేడుకకు వన్నె తెచ్చారు. అతిథులకు స్వాగత గీతం ద్వారా సత్కారం అందించగా, అనంతరం జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి, విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురువారెడ్డి ప్రసంగిస్తూ, ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏడాది 25 వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్ కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, డాక్టర్ గురువారెడ్డి ఇచ్చిన సదవకాశాన్ని మా పాఠశాల విద్యార్థులు అందుకునేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా, పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అనేక బహుమతులు అందజేయగా, చాంపియన్‌షిప్ విజేతలకు ప్రత్యేక ట్రోఫీ ప్రదానం చేశారు. అనంతరం ముఖ్య అతిథి పాఠశాల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల భవిష్యత్‌పై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా బోధి పాఠశాల కరస్పాండెంట్ సునీతారెడ్డి ప్రసంగిస్తూ, బోధి పాఠశాల స్థాపన లక్ష్యం, గత మూడేళ్లలో సాధించిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. బోధి పాఠశాల చైర్మన్ ఎన్ సూర్య భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ, పల్నాడు ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన లక్ష్యంగా తాము ఈ బోధి పాఠశాల స్థాపించడం జరిగిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినీల తన నివేదికలో అకడమిక్ పురోగతి, విద్యార్థుల అభివృద్ధి, సహపాఠ్య, అదనపు కార్యకలాపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.

అనంతరం తనను సన్మానించిన యాజమాన్యానికి డాక్టర్ గురువారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, కళాప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయ బృందం కలిసి బోధి యాజమాన్యాన్ని సన్మాన పత్రంతో గౌరవించారు . ఈ సందర్భంగా, ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి తమ కృషిని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. బోధి యాజమాన్యం హాజరైన వారందరికీ భోజన సదుపాయం కల్పించారు.

**ఉచిత మెడికల్ క్యాంప్....**

పల్నాడు చరిత్రకే కీర్తి మకుటం ఈ మెడికల్ క్యాంప్. ఒకేచోట అన్నీ విభాగాలకు చెందిన 20 మంది డాక్టర్స్ ఉండటం గమనార్హం. బోధి పాఠశాల సౌజన్యం తో, డాక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది

ఇందులో ఆర్థో, పిల్లల వైద్య విభాగం, జనరల్ చెకప్, గైనకాలజీ వంటి వైద్య సేవలు అందించబడినాయి. రక్త పరీక్షలు, షుగర్ టెస్టులు, బీపీ పరీక్షలు, ఎక్స్-రే వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించగా, 350 మందికి పైగా ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, తల్లిదండ్రులు హాజరై బోధి పాఠశాల నిర్వహించిన విశేష కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశఅంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు

అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని

సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..!

**ఈ రెండు నగరాల్లోనే షోరూమ్‌లను ఏర్పాటు చేయనున్న ఎలాన్ మస్క్ కంపెనీ..!**



అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రధానితో భేటీ తర్వాతి రోజే టెస్లా భారత్‌లో ఉద్యోగులను నియమించుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు పలు నివేదికలు తెలిపాయి. టెస్లా కంపెనీ భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ఓ నివేదిక ప్రకారం భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక పేర్కొంది. గతేడాది కాలం నుంచి టెస్లా భారత్‌లో షోరూం కోసం స్థలాలను పరిశీలించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో మార్కెట్‌లో ప్రవేశించేందుకు తాజాగా ప్రయత్నాలను మరోసారి ముమ్మరం చేసింది. వాస్తవానికి గతంలో దిగుమతి సుంకాల నేపథ్యంలో భారత్‌లో ఎంట్రీ ప్రణాళికలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. టెస్లా తొలి షోరూమ్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు నివేదిక పేర్కొంది. ప్రపంచ కంపెనీల హొటల్స్, రిటైల్ షాప్స్, కార్యాలయాలకు దగ్గరగా ఉన్నందున.. టెస్లా ఏరోసిటీనే ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇక ముంబయిలో టెస్లా తన షోరూమ్‌ను బంద్రా కుర్లా కాంప్లెక్స్ (%దీఖజ%)కు, ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే ఉండనున్నది. ఇక ఢిల్లీ, ముంబయి షోరూమ్స్ దాదాపు 5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నాయి. షోరూమ్‌ల ప్రారంభ తేదీలు ఖరారు కాలేదని తెలుస్తున్నది. టెస్లా ప్రారంభంలోనే దిగుమతి చేసుకున్న ఎలక్ట్రిక్ కార్లను మాత్రమే విక్రయిస్తుంది. ఆ తర్వాత స్థానికంగా అసెంబ్లీ పాయింట్ లేదంటే.. ప్లాన్‌ను నెలకొల్పే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నది.

భారత్‌లో ఎంట్రీ ఇస్తున్న సమయంలో టెస్లా కంపెనీ మోడల్‌-3, మోడల్‌-ఎస్, మోడల్‌-వై వంటి ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌ను విక్రయించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. టెస్లా ఇటీవల భారత్‌లో ఉద్యోగుల నియామకం కోసం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ లింక్డ్ఇన్‌లో 13 ప్లేసెస్ కోసం కంపెనీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో కస్టమర్ సర్వీస్, బ్యాక్‌-ఎండ్ ఆపరేషన్స్, తదితర రోల్స్‌కు సంబంధించి నియామకాలు చేపట్టనున్నది. కస్టమర్ సపోర్ట్ స్పెషలిస్ట్, ఆర్డర్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్, సర్వీస్ మేనేజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, పార్ట్స్ అడ్వైజర్, సర్వీస్ అడ్వైజర్, కస్టమర్ సపోర్ట్ సూపర్‌వైజర్, సర్వీస్ టెక్నీషియన్ తదితర పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది.




# ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్

**కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది.**

ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సంస్థ మంగళవారం ఓ సరికొత్త ప్లాన్‌ను పరిచయం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది.

ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సంస్థ మంగళవారం ఓ సరికొత్త ప్లాన్‌ను పరిచయం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది. ఇక ఇదో నాన్‌-లింక్డ్, వ్యక్తిగత/బృంద, పొదుపు, తక్షణ యాన్యుటీ ప్లాన్. సింగిల్ లైఫ్, జాయింట్ లైఫ్ యాన్యుటీ రకాల కోసం విస్తృత శ్రేణిలో యాన్యుటీ ఆప్షన్లను అందిస్తుంది. జీవించి ఉన్న పాలసీదారులకైనా, మరణించిన పాలసీదారుల నామినీలు, వారసులకైనా ప్లాన్ నిబంధనలకు లోబడి ఎంచుకున్నవిధంగా ఒకేసారి లేదా వాయిదా పద్ధతుల్లో చెల్లింపులుంటాయి. ఈ కార్యక్రమంలో ఆర్థిక సేవల విభాగం అదనపు కార్యదర్శి ఎంపీ తంగిరాల, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ కుమార్ గోయల్‌లతోపాటు ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతీ ఇతర మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్..



రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5 లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి. భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐవోపీకి సన్నాహాలు చేస్తున్న ఎన్ఎస్ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం.

# ఎన్ఎస్ఈ విలువ రూ.4.7 లక్షల కోట్లు

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) విలువ రూ.4.7 లక్షల కోట్లకు చేరిందని ఓ తాజా నివేదిక పేర్కొన్నది. దేశంలోని అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ వేదికల్లో ఒకటైన ఎన్ఎస్ఈ.. త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన, నమోదుకాని 500 భారీ సంస్థలతో బుర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 2024కుగాను ఓ జాబితాను తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది ఎన్ఎస్ఈ విలువ ఏకంగా 201 శాతం పుంజుకున్నట్టు తేలింది. ఇక దేశంలో అత్యంత విలువైన కంపె నీల్లో ఎన్ఎస్ఈ 10వ స్థానంలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్ఎస్ఈ స్థూల ఆదాయం 28 శాతం పుంజుకొని రూ. 16,352 కోట్లుగా నమోదైంది. పన్ను అనంతర లాభం 51 శాతం ఎగిసి రూ.8,306 కోట్లుగా ఉన్నది. కాగా, ఇటీవలే లిస్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టిన ఎన్ఎస్ఈ.. మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసుకున్నది. పబ్లిక్ ఇష్యూలో 10 శాతం వాటాలను విక్రయించే వీలున్నట్టు అంచనా. రూ.17.5 లక్షల కోట్ల విలువతో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హురున్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. రూ.16.1 లక్షల కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రెండో స్థానంలో ఉండగా, 30 శాతం వృద్ధిని సాధించినట్టు హురున్ పేర్కొన్నది. గ్రూప్‌లవారీగా చూస్తే. టాటా గ్రూప్ విలువ 37 శాతం వృద్ధితో రూ.32.27 లక్షల కోట్లుగా ఉన్నది. రిలయన్స్ గ్రూప్ రూ.19.71 లక్షల కోట్లుగా ఉంటే.. గౌతమ్ అదానీ గ్రూప్ విలువ రూ. 13.40 లక్షల కోట్లుగా తేలింది. ఇక ఈసారి జాబితాలో చోటు దక్కించుకున్న 500 కంపెనీల్లో ప్రతీదాని విలువ బిలియన్ డాలర్లపైనే. ఈ మొత్తం కంపెనీల వాల్యూ కూడా 3.8 ట్రిలియన్ డాలర్లను తాకింది. రెవిన్యూ ట్రిలియన్ డాలర్లుగా ఉంటే..లాభం రూ.8 లక్షల కోట్లుగా ఉన్నది.

# 400 లక్షల కోట్ల దిగువకు..



బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారిింది.

ముంబై, ఫిబ్రవరి 18: బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారింది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో మంగళవారం రూ.2,01,032.5 కోట్లు కరిగిపోయి రూ.3,89,31,067.30 కోట్ల(4.58 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. గతేడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.400 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించిన బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ 10 నెలల్లో ఈ మైలురాయిని కోల్పోవడం విశేషం. గతేడాది సెప్టెంబర్ 27న చారిత్రక గరిష్ఠ స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 10,010.86 పాయింట్లు లేదా 11.64 శాతం వాటాను కోల్పోయింది.

సూచీలదీ అదేదారి స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల పెట్టుబడులు ఉపసంహరణ, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మంగళవారం సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 29.47 పాయింట్లు నష్టపోయి 75,967.39 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 14.20 పాయింట్లు కోల్పోయి 22,945.30 వద్ద స్థిరపడింది. మార్కెట్లో ఇండస్ఇండ్ బ్యాంక్, మహీంద్రాఅండ్ మహీంద్రా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఐటీసీ, టాటా మోటర్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోగా..ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఇండస్ట్రియల్స్ 1.51 శాతం నష్టపోగా, కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.19 శాతం, టెలికం 1.06 శాతం, క్యాపిటల్ గూడ్స్, వాహన రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, యుటిలిటీ, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎనర్జీ సూచీలకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.



# భూమివైపు దూసుకొస్తున్న "సిటీ కిల్లర్"..

భూమివైపుగా ఓ గ్రహ శకలం దూసుకు వస్తుందని నాసా తెలిపింది. అయితే ఇది ఇండియాలోని కోల్‌కతా, ముంబై సహా ఢాకా, బొగోటా, అబిడ్జాన్, లాగోస్, ఖార్టూమ్ వంటి నగరాలపై పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. ఇదే కనుక జరిగితే అత్యంత జన సాంద్రత కల్గిన ఆ ప్రాంతం పూర్తిగా నాశనం అవుతుందని వివరించింది. ఒక నగరాన్ని పూర్తిగా నాశనం చేసే సామర్థ్యం ఉన్నందునే ఈ శకలానికి.. "సిటీ కిల్లర్" అనే పేరు పెట్టినట్లు స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

భూమి వైపు ఓ గ్రహ శకలం దూసుకు వస్తుందని నాసా తాజాగా ప్రకటించింది. పేరుగా నామ కరణం చేసిన ఈ గ్రహశకలం.. చూసేందుకు చిన్నగా ఉన్నా దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చింది. ఇది 2032లో భూమిని ఢీకొట్టబోతుండగా.. ఆ ప్రాంతాలపై పడే అవకాశం ఉందని వివరించింది. ముఖ్యంగా ఐదు నగరాల్లో పడే ఛాన్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలుపగా.. అందులో భారత దేశానికి చెందిన రెండు ప్రాంతాలున్నాయి. అవే కోల్‌కతా, ముంబై. ఈ గ్రహశకలం ఏ ప్రాంతంలో పడితే.. ఆ నగరం అంతా కాలి బూడిద అయిపోతుందని.. అందుకే దానికి "సిటీ కిల్లర్"గా పేరు పెట్టినట్లు వెల్లడించింది. ఈ వార్త తెలిసినప్పటి నుంచి భారత ప్రజలంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2024 అనే సాంకేతిక నామం కల్గిన ఆస్టరాయిడ్.. భూమి వైపు దూసుకు వస్తుందని తాజాగా నాసా ప్రకటించింది. అయితే భూమి వైపు వస్తున్నా కొద్ది.. భూమండలాన్ని ఢీకొట్టే అవకాశం మరింత పెరుగుతూ వస్తోందని వివరించింది. ఇప్పటి వరకు దాన్ని గమనించగా.. అది భూమిని తాకే అవకాశం 3.1 శాతంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇది ఒకవేళ భూమిని ఢీ కొడితే.. ఆ పెద్ద నగరం పూర్తిగా నాశనం అవుతుందని చెప్పుకొచ్చింది.

ఈ సిటీ కిల్లర్ భూగ్రహాన్ని ఢీకొట్టే శాతం 2.6 శాతంగా ఉన్నట్లు గతంలో ప్రకటించగా.. 2024 జనవరి నెల నాటికి దీని శాతం కేవలం 1. కానీ ఏడాదిలోనే 3.1 శాతానికి పెరగడంతో శాస్త్రవేత్తలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలనే దాన్ని నిత్యం పరిశీలిస్తున్నారు. అయితే కేవలం 40 నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఇది.. భూమిపైకి చేరితే వాయు విస్ఫోటనంగా మారే ఛాన్స్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీని వల్లే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగబోతుందని అంచనా వేస్తున్నారు.

దీని వల్ల ప్రపంచం మొత్తం నాశనం అయ్యే అవకాశం లేకపోయినా.. ఓ నగరం మొత్తం కాలి బూడిద అవుతుందని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సిటీ కిల్లర్ 2032లో డిసెంబర్ 22వ తేదీన భూమిని ఢీకొట్టబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. అలాగే ఇది భూమిపై ఉన్న తూర్పు పసిఫిక్, ఉత్తర దక్షిణ అమెరికా, అట్లాంటిక్, ఆఫ్రియా, అరేబియా సముద్రం, దక్షిణాసియ ప్రాంతాల్లో పడే అవకాశం ఎక్కువగా ఉందని వివరిస్తున్నారు. అలాగే ఈ దేశాల్లోని ముంబై, కోల్‌కతా, ఢాకా, బొగోటా, అబిడ్జాన్, లాగోస్, ఖార్టూమ్ వంటి నగరాల్లో పడితే.. పెద్ద ఎత్తున జనాలు ప్రాణాలు కోల్పోతారని.. ఆయా నగరం మొత్తం పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుందని చెప్పుకొచ్చారు. చూడాలి మరి మున్ముందు ఏం జరగనుంది అనేది.

**ఐదు నగరాల్లో పడే ఛాన్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలుపగా.. అందులో భారత దేశానికి చెందిన రెండు ప్రాంతాలున్నాయి. అవే కోల్‌కతా, ముంబై. ఈ గ్రహశకలం ఏ ప్రాంతంలో పడితే.. ఆ నగరం అంతా కాలి బూడిద అయిపోతుందని.. అందుకే దానికి "సిటీ కిల్లర్"గా పేరు పెట్టినట్లు వెల్లడించింది. ఈ వార్త తెలిసినప్పటి నుంచి భారత ప్రజలంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.**

**తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి సీఎం, రేపే ప్రమాణ స్వీకారం**

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా..

ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై మరోసారి మహిళ కూర్చోనున్నారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తాను ఎన్నుకున్నారు. ఢిల్లీ బీజేఎల్పీ సమావేశంలో రేఖా గుప్తాను ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేపు మధ్యాహ్నం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విద్యార్థి దశ నుంచే బీజేపీలో కీలక పాత్ర పోషించిన రేఖా గుప్తా.. ఇప్పుడు ఢిల్లీ సీఎం పదవిని దక్కించుకున్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజయేంద్ర వర్మకు అవకాశం కల్పించారు.

ఢిల్లీ సీఎం ఎవరు అనేదానిపై సస్పెన్స్ వీడింది. ఎట్టకేలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరు అనే ఉత్కంఠకు తెరపడింది. 12 రోజుల నిరీక్షణకు తెరతీస్తూ.. రేఖా గుప్తాను ఢిల్లీ ముఖ్యమంత్రిగా బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఢిల్లీ తదుపరి సీఎంగా రేఖా గుప్తాను ఎంపిక చేశారు. ఇక మొదటి నుంచి సీఎం రేసులో ముందువరుసలో ఉన్న పర్వేష్ వర్మకు మొండిచేయి ఎదురైంది. తాజాగా ఢిల్లీ



బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశమై.. రేఖా గుప్తాను ఏకగ్రీవంగా బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీకి సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, ఆతిశీ తర్వాత నాలుగో మహిళా సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నారు. రేపు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తాతోపాటు మరో ఆరుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థి దశ నుంచే బీజేపీలో చురుగ్గా పాల్గొన్న రేఖా గుప్తా.. కౌన్సిలర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది.. నేరుగా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోనున్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా రేఖా గుప్తా రెండుసార్లు ఎన్నికయ్యారు. ఢిల్లీ పీఠంపురా నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఢిల్లీ మేయర్‌గా పనిచేశారు. ఈ క్రమంలోనే విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా నియమించారు.

ఢిల్లీలోని షాలీమార్ బాగ్ శాసనసభ నియోజకవర్గం నుంచి 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసినా రేఖా గుప్తా.. సమీప ప్రత్యర్థి ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో ఓటమి పరాజయం పాలయ్యారు.

ఇక ఇటీవలి ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి బందనాకుమారిని 29వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. రేఖా గుప్తా బీజేపీలో ఎన్నో కీలక బాధ్యతలను నిర్వర్తించారు. బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# 270 కిలోల రాడ్డు మెడపై పడి..

# యువ పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య మృతి



రాజస్థాన్‌కు చెందిన ఓ 17 ఏళ్ల యువ మహిళా పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య ప్రాణాలు కోల్పోయారు. రోజూలాగే ప్రాక్టీస్ చేస్తున్న ఆమె జిమ్‌లో 270 కిలోల బరువున్న రాడ్డును ఎత్తబోయింది. ఎంతో కష్టపడి దాన్ని పైకెత్తగా.. ప్రమాదవశాత్తు అది జారి తన మెడపైనే పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలగా.. వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. గతంలో జూనియర్ నేషనల్ గేమ్స్‌లో స్వర్ణ పతక విజేతగా నిలిచిన ఆమె మృతితో రాష్ట్ర వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

రాజస్థాన్‌లోని యువ మహిళా పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య మృతి చెందారు. 17 ఏళ్ల వయసు కల్గిన ఆమె గతంలో జూనియర్ నేషనల్ గేమ్స్‌లో స్వర్ణపతకం సాధించి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే రోజూలాగే బుధవారం రోజు జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న యశ్తికా.. 270 కిలోల బరువున్న రాడ్డును లేపింది. ఈక్రమంలోనే ప్రమాద వశాత్తు అది ఆమె మెడపై పడగా.. అక్కడికక్కడే కుప్ప కూలిపోయింది. ఆపై నిర్వాహకులు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు.

**నేడు 270 కిలోల బరువున్న రాడ్డును లేపబోయారు. ఎంతో కష్టపడి పైవరకు ఎత్తింతి కూడా. కానీ ప్రమాదవశాత్తు ఆ రాడ్డు జారిపడి యశ్తికా ఆచార్య మెడపై పడింది. ఆపై జిమ్ ట్రైనర్ కాళ్లప పడింది. ఈక్రమంలోనే యశ్తికా ఒక్కసారిగా కుప్పకూలగా.. ట్రైనర్ కూడా నొప్పితో విలవిల్లాడిపోయారు.**

రాజస్థాన్‌లోని బికనేర్‌కు చెందిన యశ్తికా ఆచార్యకు చిన్నప్పటి నుంచి పవర్ లిఫ్టింగ్ అంటే ఇష్టం. అది గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు.. చిన్నప్పటి నుంచే శిక్షణ ఇప్పించారు. ఈక్రమంలోనే ఆమె జూనియర్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్నారు. అక్కడే సునాయసంగా బరువులు లేపి స్వర్ణ పతక విజేతగా నిలిచారు. ఇక అప్పటి నుంచి ఆమెకు మంచి గుర్తింపు రాగా.. కెరియర్‌లో దూసుకు వెళ్లానని మరింత గట్టిగా కష్టపడుతున్నారు. రోజూ జిమ్‌లోనే కసరత్తులు చేస్తూ దేశానికి మరెన్నో పథకాలు అందించాలనుకున్నారు. అయితే రోజూలాగే బుధవారం రోజు కూడా బికనేర్‌లోని జిమ్‌కు వెళ్లారు. అక్కడే ట్రైనర్ సాయంతో బరువులు ఎత్తేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా నేడు 270 కిలోల బరువున్న రాడ్డును లేపబోయారు. ఎంతో కష్టపడి పైవరకు ఎత్తింతి కూడా. కానీ ప్రమాదవశాత్తు ఆ రాడ్డు జారిపడి యశ్తికా ఆచార్య మెడపై పడింది. ఆపై జిమ్ ట్రైనర్ కాళ్లప పడింది. ఈక్రమంలోనే యశ్తికా ఒక్కసారిగా కుప్పకూలగా.. ట్రైనర్ కూడా నొప్పితో విలవిల్లాడిపోయారు.

విషయం గుర్తించిన జిమ్‌లోని సభ్యులు వెంటనే వారి వద్దకు వచ్చి ట్రైనర్‌ను లేపారు. అలాగే యశ్తికను చూశారు. ఆమె ఎంతకూ స్పందించకపోయేసరికి భయపడి వెంటనే అంబులెన్సు ద్వారా స్థానిక ఆస్పత్రికి తరలించారు. ట్రైనర్ కూడా వెంట తీసుకు వెళ్లారు. పరీక్షించిన వైద్యులు యశ్తికా అప్పటికే ప్రాణాలు కోల్పోయిందని చెప్పి.. ఆపై ట్రైనర్‌కు చికిత్స అందించారు. కూతురు మరణం గురించి తెలుసుకున్న యశ్తికా తల్లిదండ్రులు నేరుగా ఆస్పత్రికి చేరుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ.. బిడ్డను చూడాలని గొడవ చేశారు.అప్పటికే అక్కడకు వచ్చిన పోలీసులు దగ్గరుండి ఆమె మృతదేహాన్ని చూపించారు. శవ పరీక్ష అనంతరం యశ్తికా మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు. అలాగే ఈ కేసుపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. అంతేకాకుండా ట్రైనర్‌కు చిన్నపాటి గాయాలే అయ్యాయని.. త్వరలోనే ఆయన కోలుకుంటారని వైద్యులు చెప్పినట్లు స్పష్టం చేశారు. యువ పవర్ లిఫ్టర్ యశ్తికా మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రజలంతా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి ఎన్నెన్నో పథకాలు తీసుకు వస్తుందని భావించిన అమ్మాయి లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామంటూ చెప్పుకొస్తున్నారు.

# కాశీ ప్రయాణంలో అల్లు స్నేహా రెడ్డితో




ఇటీవల కాలంలో అనేకమంది సినీ సెలబ్రిటీలు మహా కుంభమేళాలో పాల్గొన్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు తన తల్లి మాధవితో కలిసి వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలను లేటెస్టుగా సోషల్ మీడియాలో పంచుకున్నాడు. వాటిల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య స్నేహ రెడ్డి కూడా కనిపించారు.



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ మహా కుంభమేళాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఇటీవల తన తల్లితో కలిసి ప్రయాగ్ రాజ్ వెళ్లిన విజయ్.. కుంభమేళాలో పుణ్యస్నానం చేసారు. ఆ తర్వాత కాశీ విశ్వనాథ దేవాలయాలన్ని దర్శించుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు ఇప్పటికే సోషల్ మీడియాలో వచ్చాయి. అయితే తాజాగా విజయ్ తన కాశీ ట్రిప్ గురించి ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా అతను షేర్ చేసిన ఫోటోలలో అల్లు స్నేహ రెడ్డి కూడా ఉండటం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.

విజయ్ దేవరకొండ తన డివోషనల్ ట్రిప్ గురించి ట్వీట్ చేస్తూ.. "2025 కుంభమేళా – మన పురాణాలు మూలాలతో అనుసంధానించడానికి, వాటిని గౌరవించుకోడానికి ఒక గొప్ప ప్రయాణం. నా ఇండియన్ బాయ్స్ తో ఈ మధుర జ్ఞాపకాలను సృష్టించుకున్నాను. మా ప్రియమైన అమ్మతో కలిసి పూజలు చేశాను. ఈ డార్లింగ్ గ్యాంగ్‌తో కలిసి కాశీ ట్రిప్‌కి వెళ్ళొచ్చాను" అని పేర్కొన్నారు. ఈ క్రమంలో విజయ్ పోస్ట్ చేసిన ఒక ఫోటోలో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి, డైరెక్టర్ వంశీ పైడిపల్లి, మైహోం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జూపల్లి రామూ రావు కూడా ఉన్నారు.

అల్లు స్నేహారెడ్డి ఈ మధ్యనే కాశీ యాత్రకి వెళ్ళి వచ్చింది. తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కాశీ విశ్వనాథుడిని దర్శించుకుంది. దీనికి సంబంధించిన ఫోటోలను ఆమె ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలలో షేర్ చేస్తూ వచ్చింది. అయితే అక్కడ విజయ్ దేవరకొండ, వంశీ పైడిపల్లితో కలిసే ఆమె టెంపుల్ కి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె తన ఇద్దరు పిల్లలు అల్లు అయాన్, అర్హలతో వివాహ యాత్రలో ఉంది. ఈ ఫోటోలను స్నేహారెడ్డి తాజాగా తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది.

విజయ్ దేవరకొండ విషయానికొస్తే, గత కొన్నేళ్లుగా సరైన సక్సెస్ కోసం కష్టపడుతున్నారు. 'లైగర్' సినిమా డిజాస్టర్ గా మారగా.. 'ఖుషీ' చిత్రం అనుకున్నంతగా ఆడలేదు. గతేడాది ఎన్నో అంచనాలతో వచ్చిన 'ది ఫ్యామిలీ స్టార్' మూవీ కూడా తీవ్ర నిరాశ పరిచింది. దీంతో ఇప్పుడు 'కింగ్‌డమ్' సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.

# ఏడాదిగా ట్రెండింగ్‌లో



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ సినిమా 'సలార్: పార్ట్ 1 – సీజ్ ఫైర్'. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపించిన ఈ సినిమా సెకండ్ పార్ట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'సలార్: పార్ట్ 2 – శౌర్యంగ పర్వం' చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఎప్పుడెప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందా అని ఆలోచిస్తున్నారు. అయితే ఏడాది క్రితం వచ్చిన 'సలార్ 1' సినిమా ఓటీటీలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసినట్లు తెలుస్తోంది.

రెబల్ స్టార్ ప్రభాస్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్'. 2023 డిసెంబర్ లో 'సీజ్ ఫైర్' పేరుతో రిలీజైన ఫస్ట్ పార్ట్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. వరల్డ్ వైడ్ గా రూ. 700 కోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఓటీటీలోనూ ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. డిజిటల్ స్ట్రీమింగ్ చేయబడిన నాటి నుంచే గ్లోబల్ ట్రెండ్స్ లో డామినేషన్ చూపించింది. కొన్ని నెలల పాటు ట్రెండింగ్ లో టాప్ లేపింది. ఇప్పటికీ సినిమాలోని యాక్షన్ సీన్స్, ఎలివేషన్స్, ఎమోషనల్ సన్నివేశాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. అయితే ఇప్పుడు లేటెస్టుగా ఈ మూవీ ఓటీటీలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.

'సలార్: పార్ట్ 1 – సీజ్ ఫైర్' సినిమా సౌత్ లాంగ్వేజెస్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ సంస్థ దక్కించుకోగా.. హిందీ హక్కులను మాత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తీసుకుంది. థియేటర్లలో సంచలనం సృష్టించిన తర్వాత ఈ చిత్రం డిజిటల్ స్పేస్ లోకి వచ్చేసింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ వెర్షన్స్ నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులోకి వస్తే.. హిందీ వెర్షన్ మాత్రం హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ చేయబడింది. అయితే హాట్‌స్టార్‌లో ఈ సినిమా ఒక సంవత్సరం పాటు ట్రెండింగ్‌లో కొనసాగుతున్నట్లుగా ఓటీటీ ప్రకటించింది.

జియో హాట్‌స్టార్‌లో సలార్ దేవరథ ప్రస్థానం ఏడాది పాటు కొనసాగుతోందని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఓటీటీలో వారానికో కొత్త సినిమా రిలీజ్ అవుతున్న ఈరోజుల్లో, 'సలార్' మూవీ ఏకంగా 365 రోజుల పాటు ట్రెండింగ్ లో ఉండటమంటే మామూలు విషయం కాదు. గతంలో ఏ సినిమా కూడా ఈ ఫీట్ సాధించలేదు. దీన్ని బట్టి ప్రభాస్ కు బిగ్ స్క్రీన్ మీదే కాదు, స్మాల్ స్క్రీన్ మీద కూడా విపరీతమైన క్రేజ్ ఉందనే విషయం స్పష్టం అవుతోంది. 'కల్కి 2898 సినిమా వచ్చాక కూడా 'సలార్ పార్ట్–1' తర్వాత ఒక ఏడాదిగా టాప్–10 ట్రెండింగ్ మూవీస్ లో ఉండటం విశేషం.

బద్ధ శత్రువులుగా మారిన ఇద్దరు ప్రాణ స్నేహితుల కథతో 'సలార్' సినిమాని తెరకెక్కించారు ప్రశాంత్ నీల్. ఫస్ట్ పార్ట్ సీజ్ ఫైర్ లో మెయిన్ క్యారక్టర్స్ ను పరిచయం చేసి, పార్ట్–2 పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యేలా చేసారు. ఇందులో ప్రభాస్ తో పాటుగా మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషించారు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించగా.. జగపతి బాబు, శ్రీయా రెడ్డి, ఈశ్వరీ రావ్, బాబీ సింహా, టిన్ను ఆనంద్, దేవరాజ్, మైమ్ గోపీ, ఝాన్సీ వంటి పాపులర్ యాక్టర్స్ ముఖ్య పాత్రల్లో నటించారు. హొంబలే ఫిల్మ్ బ్యానర్ లో రూపొందిన ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం సమకూర్చారు.

# హీరోయిన్ ట్వీట్.. హీరో కౌంటర్లు



కిరణ్ అబ్బవరం దిల్ రూబ చిత్రం మార్చి 14న రాబోతోన్న సంగతి తెలిసిందే. వాలెంటైన్స్ డే సందర్భంగా సినిమాను రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల చిత్రాన్ని నెల రోజులు వాయిదా వేశారు. హోలి సందర్భంగా ఈ మూవీని మార్చి 14న రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇక కావాల్సినంత టైం దొరకడంతో మెల్లిగా తమ మార్క్ కనిపించేలా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో హే జింగ్లీ అనే పాటను రిలీజ్ చేయబోతోన్నారు. ఫిబ్రవరి 18న ఈ హే జింగ్లీ అనే పాటను విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో పాట మీద హైప్ తెచ్చేందుకు హీరో హీరోయిన్ల ట్వీట్ల రూపంలో సందడి చేస్తున్నారు. ఒరేయ్ కిరణ్ అబ్బవరం.. బుజ్జి, బంగారం అని పెట్టొచ్చు కదా.. ఈ హే జింగ్లీ ఏంటి అని రుక్సర్ థిల్లాన్ ట్వీట్ వేసింది. దీనికి హీరో కిరణ్ అబ్బవరం అదిరిపోయే కౌంటర్లు వేశాడు. ప్రస్తుతం జనాలు పిల్చుకునే పూకి, కూకి, వైఫుల కన్నా జింగ్లీ బెటర్‌గా ఉంటుంది లే అని అన్నాడు. ఇక ఈ పూకి ఏంటన్నా?.. బూతులు ఎందుకు మాట్లాడుతున్నావ్ అన్నా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఈ పదాన్ని ఇప్పుడు జెన్ జీ బ్యాచ్ ఎక్కువగా వాడుతున్నారు. జెన్ జీ పదాలు ఎక్కువగా నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పుడు పిల్లా బచ్చాలంతా ఇలాంటి తిక్క పదాలతోనే మాట్లాడుకుంటున్నారు. అందులో ఒకటే ఈ పదం. క్లోజ్ ఫ్రెండ్స్‌ను ఇలానే పిలుచుకుంటూ ఉంటున్నారు. ఇక ఇప్పుడు కిరణ్ అబ్బవరం కూడా ఈ జెన్ జీ పదాన్ని వాడటంతో అంతా షాక్ అవుతున్నారు. తెలిసిన వాళ్లేమో లైట్ తీసుకుంటే.. తెలియని వాళ్లేమో షాక్ అయిపోతోన్నారు. మరి ఈ హే జింగ్లీ పాట ఎలా ఉంటుందో చూడాలి.



# ఛావా వసూళ్ల వర్షం..

విక్కీ కౌశల్ ప్రస్తుతం నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతున్నాడు. ఛావా మూవీతో విక్కీ కౌశల్ తన సత్తా ఏంటో చాటుకుంటున్నాడు. విక్కీ కౌశల్ తెరపై సింహంలా విజృంభించాడు. శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ జీవించాడు. విక్కీ కౌశల్ ఎమోషన్స్, యాక్షన్, పోరాటాలు అన్నీ కూడా ఆడియెన్స్‌ను కదిలిస్తున్నాయి. థియేటర్ల నుంచి బయటకు వస్తున్న ఆడియెన్స్ కంటతడి పెట్టేసుకుంటున్నారు. హిందూ ధర్మం కోసం, ఔరంగజేబు లాంటి వాడిని అడ్డుకునేందుకు ప్రాణాలకు తెగించి పోరాడటం, వెన్ను పోట్ల వల్ల చివరకు శంభాజీ యుద్ధంలో ఓడిపోవడం ఇలా అన్ని ఘటనల్ని అద్భుతంగా చూపించారని ఆడియెన్స్ పొగిడేస్తున్నారు.

రష్మిక ప్రస్తుతం బాలీవుడ్‌లో గోల్డెన్ హ్యాండ్‌గా మారింది. యానిమల్, పుష్ప 2లతో బ్లాక్ బస్టర్ హిట్లను కొట్టేసింది. ఇక ఇప్పుడు ఛావా సినిమాతో అక్కడ మళ్లీ హిట్టు కొట్టేసింది. ఇక రష్మికను అక్కడి మేకర్లు ఎక్కువగా తమ తమ ప్రాజెక్టుల్లో తీసుకునేలా ఉన్నారు. రష్మిక ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండింగ్‌గా మారింది. బాక్సాఫీస్ వద్ద రష్మిక క్రేజ్ కూడా పెరుగుతూనే వస్తోంది.

విక్కీ కౌశల్, రష్మిక కాంబోలో వచ్చిన ఈ ఛావా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. మూడు రోజుల్లోనే ఈ చిత్రానికి 121 కోట్లకు పైగా గ్రాస్ వచ్చింది. ప్రస్తుతం ఇంకా అన్ని చోట్లా హౌస్ ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. వీక్ డేస్ అయినా కూడా నార్త్‌లో ఛావా హంగామానే కొనసాగుతోంది. ఈ రేంజ్‌లో ఛావా సత్తా చాటుతుండటంతో బాలీవుడ్ జనాలు కాస్త సంబరపడుతున్నట్టుగా కనిపిస్తోంది.

అసలే బాలీవుడ్‌కు ఈ మధ్య హిట్లు ఉండటం లేదు. అన్ని చిత్రాలు అక్కడ ఫ్లాప్ అవుతూనే ఉన్నాయి. అక్షయ్ కుమార్, సల్మాన్ ఖాన్, ఆమిర్ ఖాన్ ఇలా స్టార్ హీరోల చిత్రాలన్నీ కూడా బెడిసి కొడుతున్నాయి. మరి ఈ ఛావాతో బాలీవుడ్ దశ మారుతుందేమో చూడాలి. ఈ ఏడాది సల్మాన్ ఖాన్ సికిందర్ అంటూ రానున్నాడు. ఆమిర్ ఖాన్, హృతిక్ రోషన్ వంటి వారు కూడా కొత్త చిత్రాలతో రెడీ అవుతున్నారు.



# నేషనల్ క్రష్‌కి ఇంక తిరుగులేనట్లే!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫుల్ ఫామ్ లో ఉంది. ప్రస్తుతం 'సికిందర్' 'కుబేర' 'థమా' 'ది గర్ల్ ఫ్రెండ్' వంటి నాలుగు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది. ఇప్పటికే 'యానిమల్' 'పుష్ప 2: ది రూల్' సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్న రష్మిక.. తాజాగా 'ఛావా' మూవీతో మరో సక్సెస్ ను తన అకౌంట్‌లో వేసుకుంది. ఈ విధంగా వరుసగా మూడు హిట్లు కొట్టిన ఈ కన్నడ కస్తూరి.. భారతీయ చిత్ర పరిశ్రమలో ఓ అరుదైన ఘనత వహించింది.

మేల్ డామినేషన్ ఎక్కువగా ఉండే సినీ ఇండస్ట్రీలో, ఒక్కోసారి ఒక్కో హీరోయిన్ టైం నడుస్తుంది. చూస్తుంటే ఇప్పుడు నేషనల్ క్రష్ రష్మిక మందన్న టైం నడుస్తున్నట్లు అనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఆమె పట్టిందల్లా బంగారం అయిపోతోంది. ఎలాంటి సినిమా చేసినా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధిస్తోంది. ఆమె ప్లే చేసిన క్యారక్టర్ కు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. లేటెస్టుగా 'ఛావా' మూవీతో మరో బ్లాక్ బస్టర్ సక్సెస్ రుచి చూసిన ఈ బ్యూటీ.. ఇండియన్ సినిమాలో ఏ హీరోయిన్‌కు సాధ్యంకాని ఓ రేర్ ఫీట్ అందుకుంది. బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో తెరకెక్కిన సినిమా 'యానిమల్'. ఇందులో రష్మిక హీరోయిన్ గా నటించింది. 2023 డిసెంబర్ లో వచ్చిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.900 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఆ తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబోలో రూపొందిన 'పుష్ప 2: ది రూల్' చిత్రంలోనూ రష్మిక భాగమైంది. ఈ సినిమా ఏకంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. రష్మిక డిసెంబర్ సెంటిమెంటును మరోసారి ప్రూవ్ చేసింది. ఇప్పుడు తాజాగా థియేటర్లలోకి వచ్చిన 'ఛావా' మూవీలో విక్కీ కౌశల్ కు జోడీగా నటించింది. ఇది కూడా బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది.

ఇలా రష్మిక మందన్న బ్యాక్ టూ బ్యాక్ మూడు భారీ సక్సెసులు సాధించింది. దీంతో భారతీయ చిత్ర పరిశ్రమలో ముగ్గురు పెద్ద హీరోలతో కలిసి వరుసగా మూడు అతిపెద్ద బ్లాక్ బస్టర్లను అందుకున్న ఏకైక హీరోయిన్ గా రష్మిక నిలిచింది. ఈ మూడు చిత్రాల్లోనూ కథలో చాలా ఇంపార్టెంట్ ఉన్న క్యారెక్టర్స్ లో నటించింది. అయితే మూడింటిలోనూ భార్య పాత్రలే పోషించడం గమనార్హం. 'పుష్ప 2'లో శ్రీవల్లిగా.. 'యానిమల్' మూవీలో గీతాంజలిగా మంచి అభినయం కనబరిచింది. ఛత్రపతి శివాజీ కుమారుడు, మరాఠా యోధుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'ఛావా' చిత్రంలో ఆయన భార్య ఏసుబాయి పాత్రలో రష్మిక ఆకట్టుకుంది.

2025లో ఇప్పటికే 'ఛావా' తో హిట్ అందుకున్న రష్మిక మందన్న.. ఈ ఏడాది మరో మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న 'సికిందర్' సినిమాలో సల్మాన్ ఖాన్ కు జోడీగా నటిస్తోంది. ఇది ఈద్ స్పెషల్ గా మార్చి నెలాఖరున రిలీజ్ కానుంది. ధనుష్, అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న 'కుబేర' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. అలానే ఆయుష్మాన్ ఖురానా సరసన 'థమా' అనే హారర్ కామెడీ చేస్తోంది. దీపావళికి విడుదల చేసే విధంగా షూటింగ్ చేస్తున్నారు. ఇక రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్ లో 'ది గర్ల్ ఫ్రెండ్' అనే విమెన్ సెంట్రిక్ మూవీలో రష్మిక నటిస్తోంది. సో వీటిల్లో రెండు మూడు హిట్టయినా ఈ ఏడాది కూడా పాన్ ఇండియాలో రష్మిక డామినేషన్ కొనసాగే అవకాశం ఉంది.

# వెధవ బిల్డప్‌లొద్దు



ఇవ్వకివ్వక 'బేబీ' సినిమాలో ఒక తెలుగు అమ్మాయికి హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. వైష్ణవి పాత్రలో నటించి ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌లో కీలక భూమిక పోషించింది కథానాయిక వైష్ణవి చైతన్య అసలు ఆ పాత్రలో ఆమెను తప్ప వేరే వాళ్లను ఊహించుకోలేం అంటే ఆమె ఎంత అద్భుతంగా ఆ పాత్రను పండించిందో అర్థం చేసుకోవచ్చు. ఈ తరుణంలో తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేయమని.. తెలుగులో తెలుగు అమ్మాయిల్ని ఎంకరేజ్ చేస్తే ఏమౌతుందో తనకి తెలిసివచ్చిందంటూ 'బేబీ' చిత్ర నిర్మాత ఎస్‌కేఎస్ చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారాయి.

అయితే నిర్మాత ఎస్‌కేఎన్ వ్యాఖ్యలకు మిడిల్ ఫింగర్‌తో కౌంటర్ ఇచ్చింది తెలుగు హీరోయిన్ రేఖా భోజ్. 'ఇప్పుడేదో తెగ ఇచ్చేస్తున్నట్టు పోరా.. పతివోడు పేద్ద ఉద్ధరించేసినట్టు ఎదవ బిల్డప్పులు. ఒక రకంగా ఇది తెలుగు అమ్మాయిల మీద అఫిషియల్‌గా బ్యాన్ అనౌన్స్ చేసినట్టే. మా బ్రతుకు తెరువు మీద కొట్టేలా మాట్లాడాక ఇక మీకేంటి ఇచ్చేది గౌరవం. మిడిల్ ఫింగర్' అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యింది వైజాగ్ బ్యూటీ రేఖా భోజ్. ఈమె మాంగళ్యం, దామిని విల్లా, కళ్యాణ తస్మై నమహః, రంగేలా వంటి చిత్రాల్లో నటించి.. తెలుగు సినిమాల్లో తెలుగు హీరోయిన్స్‌కి అవకా శాలు ఇవ్వాలని గత కొన్నేళ్లుగా గొంతెత్తుతోంది. ఈ తరుణంలో తెలుగు హీరోయిన్స్‌ని తొక్కిపా రేసేట్టుగా నిర్మాత ఎస్‌కేఎన్ వివాదాస్పద కామెంట్లు చేయడంతో ఆమెకి మండింది. ఆమెకే కాదు.. తెలుగు సినిమా ల్లో తెలుగు అవకాశాలు ఇవ్వాలని కోరుకునే ప్రతి తెలుగు వాడికి మండేట్టుగానే మాట్లాడారు నిర్మాత ఎస్‌కేఎన్.

ఆదివారం నాడు 'డ్రాగన్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరైన ఎస్‌కేఎస్ సమయం, సందర్భం లేకుండా తెలుగు హీరోయిన్స్‌పై నోరు జారాడు. అన్నయ్య దండం పెట్టాడు.. తమ్ముడు పిండం పెట్టాడంటూ గతంలో వైసీపీ పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎస్‌కేఎన్.. తరుచూ సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్ట్‌లు, కెలుకుడు స్పీచ్‌లతో హాట్ టాపిక్ అవుతుంటారు. ఆయన కేవలం తెలుగు హీరోయిన్స్‌కి కించపరుస్తూ మాట్లాడటమే కాకుండా.. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీ హీరోయిన్ కాయాదు లోహర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆమె పేరును ప్రస్తావిస్తూ డబుల్ మీనింగ్‌లో మాట్లాడి నోటిదురద చూపించారు. నాకు తెలుసు తమ్ముళ్లూ .. మీ ఫీలింగ్స్ ఏంటో నాకు తెలుసు కదా అంటూ స్పీచ్ మొదలుపెట్టిన ఎస్‌కేఎన్.. ఆవిడ మైక్ తీసుకోవాలా? నాది నేనే వాడుకోవాలా అని యాంకర్‌ని అడిగాడు. 'మీ చేతిలో ఉన్నదే మీరు వాడకోండని' ఈ డబుల్ మీనింగ్ బాబుకి తగ్గట్టుగానే ఆన్సర్ ఇచ్చింది యాంకర్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,